క్లుప్తంగా

గ్రామాల్లో మౌలిక సదుపాయాలకు పెద్దపీట


రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న స్పీకర్ తమ్మినేని సీతారాం

పొందూరు: నియోజకవర్గంలో ప్రతి గ్రామానికి ఈ ఇంటింటికీ కుళాయిల ద్వారా తాగునీరు, అన్ని వీధుల్లో సీసీ రోడ్లు ఏర్పాటు చేస్తానని స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. మండలంలోని కేసవదాసుపురంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభాలు చేశారు. జల్‌జీవన్ మిషన్ నిధులు రూ.70 లక్షలతో ఇంటింటికి తాగునీటి కుళాయిల నిర్మాణానికి శంకుస్థాపన, సీహెచ్‌డీఎఫ్ నిధులు రూ.50 లక్షలతో సీహెచ్‌ఆర్ రోడ్డు నుంచి కేశవదాసుపురం వరకు సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ప్రభుత్వ పాఠశాలలో నాడు-నేడు నిధులు రూ.19.83 లక్షలతో మౌలిక వసతుల నిర్మాణాలను ప్రారంభించారు. గ్రామంలోని అంబేడ్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక భావాలు కలిగి ఉండాలి


మొక్కలు నాటుతున్న సత్యసాయి సేవా సమితి ప్రతినిధులు

జలుమూరు: ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక భావాలు కలిగి ఉండాలని జిల్లా సత్యసాయి భజన మండలి సేవా దళ్ అధ్యక్షుడు ఎన్ని లింగరాజు అన్నారు. శుక్రవారం సత్యసాయి అవతార దినోత్సవం సందర్భంగా నరసన్నపేట జోన్ ఆధ్వర్యంలో కొమనాపల్లి నుంచి బుడితి వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం మొక్కలు నాటారు. సాయంత్రం స్వామివారి పల్లకి సేవ నిర్వహించారు. సత్యసాయికి ప్రేమ, సేవా అత్యంత ఇష్టమైన మార్గాలని అన్నారు. జిల్లా స్పిరిచ్యువల్ కోఆర్డినేటర్ లక్ష్మణమూర్తి, సత్యసాయి సేవా సమితి భక్తులు పాల్గొన్నారు.

తూర్పుకాపుల డిమాండ్లు పరిష్కరించాలి


ఎమ్మెల్యే రెడ్డి శాంతికి వినతిపత్రం అందజేస్తున్న భానోజీరావు, ప్రతినిధులు

కొత్తూరు: తమ డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ ఎమ్మెల్యే రెడ్డి శాంతికి తూర్పుకాపులు శుక్రువారం మండలంలోని మాతల గ్రామంలో వినతిపత్రం అందజేశారు. బీసీడీలో ఐదేళ్ల క్రితం విలీనం చేసిన అగ్రకులాలను నేడు ఓబీసీ జాబితాలో చేర్పించాలని కేంద్ర ప్రభుత్వం యోచిస్తుందని తూర్పుకాపు సంఘం ప్రతినిధి శెట్టి భానోజీరావు అన్నారు. అగ్ర కులాలను ఓబీసీలో చేర్పించడం వల్ల బీసీడీ జాబితాలో ఉన్న తాము విద్య, ఉద్యోగ రంగాల్లో తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. అగ్ర కులాలను ఇప్పటికే బీసీడీ జాబితాలో చేర్పించడం వల్ల రాష్ట్ర స్థాయిలో విద్య, ఉద్యోగ అవకాశాలు కోల్పోతున్నామన్నారు. అగ్రకులాలను ఓబీసీ జాబితాలో చేర్చితే ఉద్యమాలు ఉధృతి చేస్తామన్నారు.

సందడిగా బాణాల పండగ


బాణాలతో సందడి చేస్తున్న చిన్నారులు

సారవకోట: మండలంలోని అవలింగి గ్రామంలో గల జేబీటీ పాఠశాలలో దసరా ఉత్సవాల సందర్భంగా శుక్రవారం బాణాల పండగను విద్యార్థులు సందడిగా నిర్వహించారు. బాణాల పండగను పాఠశాల డైరెక్టర్ మోహనగాంధీ ఆధ్వర్యంలో ప్రతి ఏటా నిర్వహిస్తున్నారు. విద్యార్థులు బాణాలను పట్టుకుని అవలింగి, చీడిపూడి, బుడితి గ్రామాలలో సందడి చేశారు.

గ్రామ కంఠం గుర్తింపు వేగవంతం


ఓపీపేటలో ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు, సచివాలయ సిబ్బంది

బూర్జ: మండల పరిధిలోని గ్రామాల వారీగా గ్రామ కంఠం గుర్తింపు వేగవంతం చేయాలని వైస్ ఎంపీపీ బుడుమూరు సూర్యారావు అన్నారు. మండలంలోని ఓపీపేట, లచ్చయ్యపేట గ్రామాల్లో శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. జగనన్న సమగ్ర భూసర్వే ద్వారా గ్రామ కంఠాలు గుర్తింపు కార్యక్రమం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కంట్లాం సర్పంచ్ ఎస్.ఉదయకుమార్, ఓపీపేట సర్పంచ్ మెట్ట అమ్మాజమ్మ, పలువురు నాయకులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.


ఆమదాలవలస రూరల్: జొన్నవలసలో మందుల పంపిణీని పరిశీలిస్తున్న వైఎస్సార్‌సీపీ రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవినాగ్


పోలాకి: చీడివలసలో ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్‌కు సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రం అందజేస్తున్న ఎంఎల్‌హెచ్‌పీలు


పాతపట్నం: సింగుపురంలో సీఎం జగన్ చిత్రపటానికి ప్రజలు, వైద్య సిబ్బందితో కలిసి క్షీరాభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి


నరసన్నపేట: లుకలాంలో రోగులకు మందులు అందజేస్తున్న ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు


పొందూరు: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద వైద్య సేవలందిస్తున్న వైద్యులు

జగనన్న ఆరోగ్య సురక్ష..
ప్రజలకు శ్రీరామ రక్ష

పేద, సామాన్య కుటుంబాలకు గ్రామాల్లోనే మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యంగా జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు ప్రజాప్రతినిధులు, అధికారులు పేర్కొన్నారు. శుక్రవారం పలు పంచాయతీల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేశారు. స్పెషలిస్టు వైద్యులు హాజరై రోగులను పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైద్య సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.

– సాక్షి నెట్‌వర్క్


సారవకోట: గుమ్మపాడులో రోగులు మందులు అందజేస్తున్న వైద్య సిబ్బంది


పోలాకి: చీడివలసలో పౌష్టికాహార స్టాల్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్, నాయకులు


కొత్తూరు: మాతలలో రోగులకు మందులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి


జలుమూరు: రామచంద్రాపురంలో వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు, సిబ్బంది

పేదల జీవితాల్లో సంక్షేమ వెలుగులు

- స్పీకర్ తమ్మినేని సీతారాం, ఎమ్మెల్యే రెడ్డి శాంతి

పొందూరు:

ప్రజాప్రయోజనాలకే గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. మండలంలోని రాపాకలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమాన్ని వివరిస్తూ, సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ లోలుగు కాంతారావు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పప్పల రమేష్‌కుమార్, పీఏసీఎస్ అధ్యక్షుడు కొంచాడ రమణమూర్తి, నాయకులు కిల్లి నాగేశ్వరరావు, వైస్ ఎంపీపీ వందాన వెంకటరావు, వందాన సూరపునాయుడు, సర్పంచ్ కొంచాడ వనజ, గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.


పొందూరు: దళ్లపేటలో సంక్షేమ పథకాలను వివరిస్తున్న స్పీకర్ తమ్మినేని సీతారాం

సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం..

హిరమండలం: పేదల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందని పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. మండలంలోని కొండరాగోలు సచివాలయ పరిధిలో శుక్రవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ నాలుగున్నరేళ్ల పాలనలో ఒక్కో కుటుంబానికి కలిగిన లబ్ధిని వివరిస్తూ ముఖ్యమంత్రి సందేశంతో ఉన్న బుక్‌లెట్‌ను అందజేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ రాజకీయాలకు అతీతంగా ప్రభుత్వ పథకాలు అందుతున్నాయన్నారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకి మద్దతు ఇచ్చి సీఎం జగన్‌మోహన్ రెడ్డిను మరలా గెలిపించాలని కోరారు. ఎంపీడీఓ బి.శైలజ, తహసీల్దార్ బి.మురళీమోహన్, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మీసాల వెంకటరామకృష్ణ, పీఏసీఎస్ అధ్యక్షుడు ఏవీ సురేష్, స్థానిక సర్పంచ్ మూకళ్ల చిన్నయ్య, పీఏసీఎస్ డైరెక్టర్ అల్లు శంకర్‌రావు, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.


హిరమండలం: కొండరాగోలులో ప్రభుత్వ సంక్షేమ పథకాల బుక్‌లెట్ అందజేస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

పార్టీ ప్రయోజనాలను నష్టపరిస్తే చర్యలు

- వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు, నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్

పోలాకి: అభివృద్ధి, సంక్షేమం సమతూకంలో జరుగుతున్న సమయంలో కొందరు తమ స్వప్రయోజనాలకోసం పార్టీని నష్టపరిస్తే చర్యలు తప్పవని వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు, నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ అన్నారు. చీడివలసలో రైతు భరోసా కేంద్రాన్ని శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అన్నివర్గాల ప్రజలకు ఆదర్శవంతమైన పరిపాలన అందజేస్తున్నారన్నారు. మన జిల్లాలోనూ వెనుకబడిన వర్గాలకు సైతం పెద్ద ఎత్తున గుర్తింపు లభించిందని గుర్తుచేశారు. కొందరికి పదవులు రాలేదనో, అనుకున్న స్థాయిలో అవకాశాలు లేవనో పార్టీపై బురదజల్లే ప్రయత్నం చేయవద్దని సూచించారు. పార్టీ అభివృద్ధి కోసం కష్టపడి పనిచేసేవారందరికీ న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. క్షేత్రస్థాయిలో పార్టీ కోసం పనిచేసేవారికి.. నా దగ్గర ఎల్లప్పుడూ గుర్తింపు ఉంటుందని, వారికి పదవులతో పనిలేదన్నారు. వర్షాలు లేకపోవటంతో కొన్ని శివారుగ్రామాలకు సాగునీరు అందకపోవటంపై బూతద్దంలో చూపించే ప్రయత్నం చేస్తున్న టీడీపీ నాయకులకు.. రైతు సంక్షేమ విధానాలు కనిపించటంలేదా? అని ప్రశ్నించారు. ఎల్లో మీడియా ఎన్నికల ముందు మరింత దిగజారుడు వార్తలు ద్వారా ఏదో జరిగిపోయినట్లు చూపిస్తుందని, దాన్ని సమర్థవంతంగా తిప్పికొట్టాలని పార్టీ శ్రేణులకు సూచించారు. రైతులను అన్ని విధాలా ఆదుకుంటున్నామన్నారు. అంతకు ముందు జల్‌జీవన్ మిషన్‌లో భాగంగా చీడివలసలో ఇంటింటికీ తాగునీటి పథకాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. డీసీసీబీ చైర్మన్ కరిమి రాజేశ్వరరావు, పార్టీ బీసీ సెల్ జోనల్ ఇన్‌చార్జి, జెడ్పీటీసీ ధర్మాన కృష్ణచైతన్య, మండల పరిషత్ సలహాదారు ముద్దాడ బైరాగినాయుడు, వ్యవసాయశాఖ అధికారి పి.చిరంజీవి, పార్టీ మండల అధ్యక్షుడు కణితి కృష్ణారావు, స్థానిక సర్పంచ్ ముద్దాడ రాము, పార్టీ నాయకులు రెంటికోట త్రినాథరావు, చింతు రామకృష్ణ, కల్లేపల్లి లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.


రైతుభరోసా కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్

గ్రామ అమ్మవార్లను పూజించండి

నరసన్నపేట: గ్రామ అమ్మవార్లకు నిత్యం పూజలు చేస్తూ చల్లదనం చేయడం ద్వారా ప్రజలకు మంచి జరుగుతుందని సాధు పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాసానంద సరస్వతి అన్నారు. స్థానిక పాత బస్టాండ్‌లోని మజ్జి గౌవరమ్మ తల్లి ఆలయ పునః ప్రతిష్ట కార్యక్రమంలో శుక్రవారం పాల్గొన్న ఆయన ప్రవచనాలు చేశారు. ఈ సందర్భంగా గ్రామ అమ్మవార్ల ప్రాధాన్యతను వివరించారు. అశిరమ్మ, పోలమ్మ, రాములమ్మ, అప్పన్నమ్మ, భద్రమ్మ, మజ్జి గౌవరమ్మ ఇలా ఏ పేరుతో పిలిచినా అమ్మవార్లందరూ ఒక్కరేనని, నిత్యం అమ్మవార్లకు ఆరాధించడం ద్వారా మానవాళికి మంచి జరుగుతుందన్నారు. నరసన్నపేటలోని మజ్జి గౌవరమ్మ తల్లికి విశిష్ట ప్రాధాన్యత ఉందన్నారు. ఆలయ అర్చకుడు సత్యంనాయుడు, సమాజిక సమరసత వేదిక ప్రతినిధులు చింతు పాపారావు, శిమ్మ లక్ష్మణరావు, రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.


ప్రవచనాలు చెబుతున్న శ్రీనివాసానంద

పశువైద్య శిబిరాలు వినియోగించుకోవాలి

సరుబుజ్జిలి: పశువైద్య శిబిరాలను పాడి రైతులు సద్వినియోగంచేసుకోవాలని వైఎస్సార్‌సీపీ జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు మూడడ్ల రమణ తెలిపారు. మండలంలోని వెన్నెలవలస వెటర్న రీ పాలిటెక్నిక్ కళాశాల 2021 విద్యా సంవత్సరానికి చెందిన విద్యార్థులతో ఎన్ఎస్ఎస్ క్యాంపులో భాగంగా శుక్రవారం రొట్టవలస గ్రామంలో పశువైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆవులు, గేదెలు, గొర్రెలు, మేకలకు తనిఖీలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు సి.హెచ్.సుబ్రహ్మణ్యం, పాలిటెక్ని కళాశాల ప్రిన్సిపాల్ గంగునాయుడు, పశువైద్యాధికారి సతీష్, ఎన్ఎస్ఎస్ పీఓ ఊర్మిళ పాల్గొన్నారు.

నాడు-నేడు పనుల పరిశీలన

హిరమండలం: మనబడి-నాడు-నేడు పనులను వేగవంతంగా పూర్తిచేయాలని టెక్కలి డిప్యూటీ ఈఓ జి.పగడాలమ్మ అన్నారు. మండలంలోని గులుమూరు పాఠశాలలో నాడు-నేడు పథకం ద్వారా చేపడుతున్న అభివృద్ధి పనులను శుక్రవారం పరిశీలించారు. మండలంలోని 24 పాఠశాలలకు నాడు-నేడు పథకం రెండో దశ పనులు మంజూరయ్యాయన్నారు. వీటి అభివృద్ధికి సుమారు రూ.9.92 కోట్లు మంజూరయ్యాయన్నారు. ఇప్పటివరకు జరిగిన పనులకు రూ.2.67 కోట్ల నిధులు విడుదల చేయడం జరిగిందన్నారు. ఎప్పటికప్పుడు జరిగిన పనులకు బిల్ రికార్డింగ్ చేస్తే నిధులు విడుదల జరుగుతుందన్నారు. నెల రోజుల్లో పనులు పూర్తికావాలన్నారు. ఇప్పటివరకు జరిగిన పనులకు తక్షణమే బిల్లుల కోసం రికార్డు చేయాలని సూచించారు. ఎంఈఓలు కె.రాంబాబు, టి.షన్ముఖరావు, సీఆర్పీలు పాల్గొన్నారు.


నాడు-నేడు పనులను పరిశీలిస్తున్న డిప్యూటీ ఈఓ పగడాలమ్మ

సీఎం జగన్‌తోనే అభివృద్ధి సాధ్యం

సరుబుజ్జిలి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే అభివృద్ధి సాధ్యమని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవినాగ్ స్పష్టం చేశారు. పార్టీ అధిష్టానం పిలుపుమేరకు నవంబర్ 1 నుంచి 10వ తేదీ వరకు వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించనున్నారు. ఈ మేరకు మండల కేంద్రంలో ఈ కార్యక్రమంపై కార్యకర్తలతో సన్నాహక సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. రాష్ట్రం అన్ని రంగాల్లో మరింత వృద్ధి బాటలో పయనించాలంటే, ప్రతీ గడపకు సంక్షేమ పథకాలు అందాలంటే సీఎం జగన్‌ను మరలా గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ప్రజాప్రతినిధులు, గ్రామ వలంటీర్లు, సచివాలయం కన్వీనర్లు, గృహసారథులు, పార్టీ కార్యకర్తలు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. గ్రామాల్లో ప్రతీరోజు ప్రభుత్వ పాలనపై సమావేశాలు నిర్వహించి సంక్షేమ పథకాలు గురించి వివరించాలన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష, మహిళ పేరుతో ఇంటి పట్టాలు, విద్య, వైద్యం రంగాల్లో విప్లవాత్మక మార్పులు గురించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాహ్వానితుడు కిల్లి వెంకటగోపాల సత్యనారాయణ, జెడ్పీటీసీ సభ్యుడు సురవరపు నాగేశ్వరరావు, బీసీసెల్ జిల్లా అధ్యక్షుడు మూడడ్ల రమణ, పార్టీ మండల కన్వీనర్ బెవర మల్లేశ్వరరావు, వైస్ ఎంపీపీ లావేటి అనిల్‌కుమార్, మండల సచివాలయాల కో ఆర్డినేటర్ అత్తులూరి రవికాంత్, పార్టీ జిల్లా కార్యదర్శి బాన్న రాము, కొత్తకోట పీఏసీఎస్ చైర్మన్ కొవిలాపు చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న తమ్మినేని చిరంజీవినాగ్

భక్తిశ్రద్ధలతో సరస్వతీదేవికి పూజలు

దుర్గాదేవితోపాటు పలు ఆలయాల్లో అమ్మవారిని శుక్రవారం మూలానక్షత్రాన్ని పురస్కరించుకుని సరస్వతీదేవిగా అలంకరించారు. భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం చేయించారు.

– సాక్షి నెట్‌వర్క్


నరసన్నపేటలో పూజలు చేస్తున్న విద్యార్థులు


నరసన్నపేట: ఉర్లాంలో సరస్వతీదేవి అలంకరణలో ఉన్న దుర్గమ్మకు పూజలు చేస్తున్న విద్యార్థులు


సరుబుజ్జిలి: పురుషోత్తపురంలో చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం


సారవకోట: మండల కేంద్రంలోని దుర్గాదేవి పూజల్లో పాల్గొన్న విద్యార్థులు


జలుమూరు: పూజలు అందుకుంటున్న సరస్వతీదేవి అమ్మవారు


నరసన్నపేట: సరస్వతీ దేవి అలంకరణలో చౌడేశ్వరి అమ్మవారు


ఎల్.ఎన్.పేట: స్కాట్‌పేటలో సరస్వతీదేవి అలంకరణలో బదిరాంబికాదేవి


పాతపట్నం: సరస్వతీదేవిగా నీలమణిదుర్గ అమ్మవారు